విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189




TELTEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 8 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


# దెబ్బకు దెబ్బ తప్పదు : పుతిన్

- పశ్చిమ దేశాల చేతిలో కీలుబొమ్మగా మారిన ఉక్రెయిన్
- శాంతి సభ పేరుతో ఉక్రెయిన్‌కు మద్దతుగా పశ్చిమ దేశాలు
- పశ్చిమ దేశాల కుట్రను మా భూభాగం మీద సాగనివ్వను
- ఇతర దేశాలకు ఆయుధాలను అందిస్తాం
- రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్



**డెస్క్ మన వార్త** :తమ భూభాగాలపై దాడులు చేసేందుకు పశ్చిమ దేశాలు ఆయుధాలను ఇస్తే వాటిపై దాడులకు తాము కూడా ఇతరులకు అస్త్రాలను అందిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ హెచ్చరించాడు. తామిచ్చిన ఆయుధాలను ఆత్మరక్షణతో పాటు రష్యా మీద ఎదురుదాడులు చేసేందుకు సైతం వినియోగించుకోవచ్చని అమెరికా ఇతర పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు పవర్ పట్టా ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ సంక్షోభంలో పశ్చిమ దేశాల కారణంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో కరీబియన్ ప్రాంతంలో మిలిటరీ విన్యాసాలు జరిపేందుకు రష్యా వైమానిక, నౌకా దళం వెళుతున్నట్లు అమెరికా అధికారులు చెప్పారు. పశ్చిమ దేశాల చేతిలో కీలుబొమ్మగా మారిన ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ తమ పౌరులను అష్టకష్టాలకు గురిచేస్తున్నాడు. పశ్చిమ దేశాల కుట్రను తమ భూభాగం మీద సాగనివ్వను అనే ఒక్క హామీని ఇచ్చి ఉంటే రష్యా మిలిటరీ చర్య అసలు జరిగి ఉండేదే కాదు.ఇతర పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు పవర్ పట్టా ఇచ్చిన సంగతి గురిచేస్తున్నాడు.

2లో

## ఢిల్లీ వెళ్లి మోదీని కలుస్తా బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తా



– వీహెచ్ షాకింగ్ కామెంట్స్


హైదరాబాద్ : ఢిల్లీకి వెళ్లి మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి కులగణన చేయాలని డిమాండ్ చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు.కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ గెలవడంతో మరోసారి మోదీకి ప్రజలు అవకాశం ఇచ్చారని.. ఓటర్ల తీర్పును గౌరవిస్తామన్నారు. మోదీ ఓబీసీ ప్రధాని కానీ బడుగు బలహీనవర్గాల సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు.రిజర్వేషన్‌లో 50 శాతం సిలింగ్ ఎత్తివేస్తామని అన్నారన్నారు. ఈరోజు ఎన్డీఏ కూటమి కీ రోల్‌లో జేడీయూ అధినేత నితీష్ కుమార్, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఉన్నారని చెప్పారు. మోదీ వారికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. బీహార్‌లో నితీష్ కులగణన చేస్తే 67 శాతం రిజర్వేషన్ బీసీలకు వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఆలోచనను మోదీ కొనసాగించాలని కోరారు. ఓబీసీ కన్వీనర్‌గా తాను ఉండి రిజర్వేషన్ పెంచాలని మోదీని గతంలో కోరానని గుర్తుచేశారు. ఐఐటీలో కూడా రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని.. బిల్ పాస్ అయిందని తెలిపారు. మాండల్ కమిషన్ వచ్చింది కానీ బీసీలు చట్ట సభల్లో డబుల్ డిజిట్ కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నితీష్, చంద్రబాబులు కూడా అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలని మోదీని కోరాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌లు మోదీకి వేంకటేశ్వర స్వామి విగ్రహం అందజేశారని చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా హామీని మోదీ ఇచ్చారని.. దానిని పట్టుబట్టి అమలు చేయించాలని కోరారు. మూడోసారి ఓబీసీ ప్రధానిగా మోదీ అవుతున్నారు కాబట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సీఎంవోలో భారీగా మార్పులకు కసరత్తు



హైదరాబాద్ : మొన్నటిదాకా ఎలక్షన్ కోడ్. ప్రభుత్వం అధికారంలోకొచ్చాక పాలనాయంత్రాంగం ప్రక్షాళనకు టైమే దొరకలేదు. అందుకే పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే పాలనపై ఫుల్ ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ సర్కార్. సీఎంవోలో మార్పులకు కసరత్తు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణలో ఉన్నతాధికారుల బదిలీలు భారీగా ఉండబోతున్నాయా? సీఎంవోలో కీలక బాధ్యతలు మారబోతున్నాయా? ఎలా ఉండబోతోంది రేవంత్ మార్క్ అఫీషియల్ టీం. ఎన్నికల కోడ్ ముగియడంతో పాలనపై పోకస్ చేయబోతోంది రేవంత్ సర్కార్. ఇందు కోసం అన్ని శాఖల్లో కీలక అధికారులను మార్చేయాలని ప్లాన్ చేస్తోంది. టాప్ టూ బాటమ్ అన్నట్లు అందరిని రిషపిల్ చేయాలనే ఆలోచనలో ఉంది తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ల వరకు మార్చేందుకు కసరత్తు చేస్తోంది. సీఎంవో తోపాటుగా మిగిత అన్ని కీలక విభాగాల్లో మార్పులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. డిసెంబరు నెలలో తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్.. పాలనపై పట్టు సారించేలోపే పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చేసింది. మార్చిలోనే లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో గత ప్రభుత్వ హయాంలో పని చేసిన అధికారులనే కొనసాగించారు. దీంతో పాటుగా చాలా శాఖల్లో ఖాళీగా ఉన్న అధికారులను భర్తీ చేయాల్సి ఉంది. అధికారం మారిన వెంటనే ఉన్నతాధికారులను మార్చుస్తారన్న ప్రచారం జరిగినప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టలేదు రేవంత్ సర్కార్. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో బదిలీలపై ముఖ్యమంత్రి పోకస్ చేశారు. ఇప్పటి వరకు జంబో ట్రాన్సపర్స్ చేయకపోవడంతో ఈసారి భారీగానే బదిలీలు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ భారీగా మార్పులు చేర్పులు ఉంటాయని సమాచారం. వివిధ డిపార్ట్‌మెంట్లు, ఇతర రాష్ట్రాల నుండి డిప్యూటేషన్‌లో అధికారులను తీసుకువచ్చి సీఎంవోలో ఓఎస్డీలు, సెక్రటరీలుగా నియమించారు. పలు శాఖల బాధ్యతలను అప్పగించారు. కానీ ముఖ్యమంత్రి ఆశించిన స్థాయిలో వారి పెర్ఫామేన్స్ లేదనే టాక్ నడుస్తోంది. సీఎం స్వయంగా చెబితే తప్పా ఫైలు మూవ్ కావడం లేదనే ప్రచారం సచివాలయ వర్గాల్లో, మంత్రుల్లో, ఎమ్మెల్యేల్లో జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలోనే అధికారుల మార్పు తథ్యంగా కనిపిస్తోంది.

## రెగ్జిన్ షాపులో భారీ అగ్ని ప్రమాదం



మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తా వద్ద భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. చౌరస్తా సమీపంలోని అమ్మవారి దేవాలయం పక్కన ఉన్నటువంటి సాయిరెగ్జిన్ షాపులో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దట్టంగా పొగ కమ్ముకోవడంతో జనం భయంతో పరుగులు తీశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో మంటలు ఎగిసిపడి పక్క షాపులకు కూడా వ్యాపించాయి. దీంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నారు. ఎంత ఆస్తి నష్టం జరిగింది, ఏదైనా ప్రాణనష్టం జరిగిందా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

## మరో వివాదంలో చిక్కుకున్న మల్లారెడ్డి



– యూనివర్సిటీలో భోజనంలో పురుగులు ఉన్నాయని విద్యార్థుల నిరసన

హైదరాబాద్ : బీఆర్ఎస్ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నారు. మల్లారెడ్డికి చెందిన యూనివర్సిటీ విద్యార్థులు మరోసారి నిరసనకు దిగారు. రాత్రి భోజనంలో పురుగులు ఉన్నాయంటూ మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గురువారం రాత్రి భోజనంలో పురుగులు, ప్లాస్టిక్ వస్తువులు వచ్చాయని విద్యార్థులు యూనివర్సిటీ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ క్రమంలో విద్యార్థులకు మద్దతుగా ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు. మల్లారెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. లక్షల్లో ఫీజులు తీసుకుని.. పురుగులు భోజనం పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ధ్వజమెత్తారు. గతంలోనూ చాలాసార్లు భోజనం విషయంలో విద్యార్థులు ఆందోళనలు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. నాణ్యమైన ఆహారం అందించడం లేదని.. అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. యూనివర్సిటీకి పలమార్లు వచ్చిన మల్లారెడ్డి.. నాణ్యమైన భోజనం అందిస్తామని విద్యార్థులకు మాట ఇచ్చారని గుర్తుకు చేశారు. అయితే తరువాత కూడా యూనివర్సిటీ యాజమాన్యం భోజనం అలానే అందిస్తుందని మండిపడ్డారు.నాణ్యమైన ఆహారంఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఫీజులు కట్టించుకుని భోజనం మాత్రం పురుగులు, ప్లాస్టిక్ వస్తులు వస్తున్నా.. వర్సిటీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మల్లారెడ్డి ఈ విషయంలో వెంటనే స్పందించాలని కోరారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## గరవాసులకు తీపి కబురు



– బస్ పాస్ రేట్ భారీగా తగ్గింపు

హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తీపి కబురు అందించింది. పర్యావరణహిత ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్ పాస్ ధరలను భారీగా తగ్గించింది. ఇందులో ప్రయాణించే వారి సౌకర్యార్థం నెలవారీ బస్ పాస్ ధరను సవరించింది. గ్రీన్ మెట్రో బస్ సర్వీసులను ప్రయాణికులకు మరింత చేరువ చేయడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఇది వరకు ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లో నెలవారీ బస్ పాస్ ధర 2,530 రూపాయలు. తాజాగా ఈ రేట్‌ను తగ్గించింది. 1,900 రూపాయలకే ఈ బస్ పాస్‌ను అందజేస్తోన్నట్లు ప్రకటించింది. 630 రూపాయల మేర తగ్గింపుతో పాటు ఈ పాస్‌తో ఇతర సిటీ బస్ సర్వీసుల్లోనూ ప్రయాణించే వెసలుబాటును కల్పించింది. ఇ-మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఈ పాస్‌తో ప్రయాణించవచ్చు. అలాగే.. సికింద్రాబాద్- పఠాన్ చెరువు, బాచుపల్లి - వేవ్ రాక్ మార్గాల్లో తిరిగే గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లో కూడా ఈ పాస్ చెల్లుబాటు అవుతుంది. శంషాబాద్ విమానాశ్రయం రూట్‌లో నడిచే పుష్పక్ ఏసీ బస్సుల్లో మాత్రం ఈ పాస్ చెల్లుబాటు కాదు. మెట్రో ఎక్స్ ప్రెస్ బస్ పాస్ కలిగిన ప్రయాణికులు 20 రూపాయల కాంబినేషన్ టికెట్ తీసుకుని.. గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లో ఒక ట్రిప్పులో ప్రయాణించవచ్చు. హైదరాబాద్‌లోని టీజీఎస్ఆర్టీసీ బస్సు పాస్ కేంద్రాలలో ఈ పాస్‌లు లభిస్తాయని టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎలక్ట్రిక్ నాన్ ఏసీ సెమీ లో-ఫ్లోర్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఇవి. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే.. 225 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తుంది ఒక్కో బస్సు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...



**శంకరపట్నం,జూన్07(మన వార్త ప్రతినిధి)**
తాడికల్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ సంపత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడికల్ సబ్ స్టేషన్ పరిధిలోని తాడికల్, కేశవపట్నం,వంకాయగూడెం, కరీంపేట,అంబాలపూర్, ఇప్పలపల్లి, మక్త,చింతగుట్ట, పాపయ్యపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# భీమా నగదు అందజేత



**శంకరపట్నం,జూన్07(మన వార్త ప్రతినిధి)**
శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సహకార సంఘం సభ్యుడు ఓడ్నాల వీరస్వామి ఇటీవల మరణించగా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారి భార్య ఓడ్నాల రమాదేవికి పొదుపు సంగం కార్యాలయంలో భీమా నగదును అందజేశారు. సామూహిక మొదటి బీమా కింద 30వేలు సామూహిక రెండవ బీమా కింద 30వేల నగదు, అభయ నిధి కింద 10వేలు మొత్తం కలిపి 70 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నరహరి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులు ఉప్పరి సంపత్, ఆడెపు ఎల్లయ్య, చామంతుల కుమారస్వామి, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో దాడి చేసిన వారిపై కేసు నమోదు..

**జమ్మికుంట, జూన్ 07( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట ఇంటి స్థలం విషయంలో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు.సిఐ కథనం ప్రకారం జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పింగిలి సదయ్య, ఫింగిలి లక్ష్మి, పింగళి శ్రీకాంత్, గొడుగు శ్రీకాంత్ లు మే 31 న గొడుగు రాధ ఇంటి స్థలం విషయంలో పింగిలి సంపత్ కుటుంబ సభ్యులతో గొడవ పడి కర్రలతో దాడి చేశారని,దాడిలో పింగళి సంపత్ భార్య సౌందర్య, కూతురు అనుష, కొడుకు నరేందర్ లకు గాయాలు అయ్యాయని సంపత్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.




# క్రీడాలతో మానసిక ఉల్లాషం..

**-యుద్ధ ప్రాతిపదికన మినిస్టేడియం పనులు...**
**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**



**వేములవాడ, జూన్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉ ంటుందని ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు శుక్రవారం వేములవాడ పట్టణంలో ప్రెస్ క్లబ్ సౌజన్యంతో సాయి క్రికెట్ టీం వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ ప్రారంభించారు వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు గ్రామాల్లో గతంలో కబడ్డీ కోకో వాలీబాల్ వంటి క్రీడలను ఆడే వాళ్ళమన్నారు నేడు ఆధునిక ప్రపంచంలో క్రికెట్ విశ్వవ్యాప్తంగా అందరూ ఆదరిస్తున్నారని అన్నారు క్రీడలు అడటడం వలన సమస్యలను అధిగమించే ఒక శక్తి ఏర్పడుతుంది,క్రీడాకారుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు యువత గ్రామాల్లో క్రికెట తో పాటు ఇతర క్రీడల్లో రాణించాలని అన్నారు మన ప్రాంతంలోని క్రీడాకారులకు ఉపయోగపడేల అసంపూర్తిగా ఉన్న మిని స్టేడియాన్ని యుద్ధ ప్రతిపాదికన త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు గత కాంగ్రెస్ పార్టీ హయంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు మినీ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన క్రీడ సామాగ్రిని అందుబాటులోకి తెస్తాం అన్నారు వేములవాడ పట్టణ యువకులకు క్రికెట్ ఆడటానికి మైదానం కావాలంటే మర్రిపెల్లి ప్రాంతంలో మైదానానికి స్థల పరిశీలన జరుగుతుందన్నారు..ప్రభుత్వంఅన్ని గ్రామాల్లో ఓపన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందన్నారు దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తోందన్నారు క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.

## జోనల్ కమిషనర్ ను కలిసిన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...

**-గుర్రపు డెక్కలను శాశ్వతంగా తొలగించండి..**



**అల్వాల్ జూన్ 7 మన వార్త ప్రతినిధి: అంతోని**
మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని అల్వాల్ 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మల్లేష్ గౌడ్ తో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ ను మరియు జోనల్ కమిషనర్ అభిలాష ను కలిసి అల్వాల్ డివిజన్లోని చిన్న రాయిని చెరువు మరియు కొత్తచెరువులో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని. మరియు సరస్సుల అభివృద్ధి పిచ్చి మొక్కలను శాశ్వతంగా తొలగించాలని ప్రాతినిధ్యం ఇచ్చారు. పార్కుల సృంగికరణ వీధి దీపాల ఏర్పాటు కొత్త బాక్స్ డ్రెయిన్లు తదితర అంశాలపై ఆమె చర్చించారు.

# పర్యావరణాన్ని, ప్రజల ప్రాణాలను హరిస్తున్న ప్లాస్టిక్ మహమ్మారి..

- -విచ్చలవిడిగా పాల్తిన్ కవర్ల వాడకం.
- -హెచ్చరికలు, నామమాత్రపు డ్రైవ్ లతోనే సరి.
- -నిబంధనలకు తూట్లు.
- -పలు వ్యాధులకు కారణం ప్లాస్టిక్.





**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి):**
ప్లాస్టిక్ మహమ్మారి పర్యావరణాన్ని , ప్రజల ప్రాణాలను హరిస్తుంది. 120 మై గ్రాండ్ కన్నా తక్కువ ఉన్న కవర్ల వాడకూడదని వాటిని వాడడం ద్వారా ఎన్నో రకాల అనర్ధాలు ఉ న్నాయనే విషయాన్ని గుర్తించి అవగాహన కల్పించిన ప్రజల నుండి మార్పు రావడం లేదు. సింగిల్ ప్లాస్టిక్ వాడకాన్ని నీదే నిషేధించాలని పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థలు అధికారులు సూచనలు చేస్తూ అవగాహన కల్పిస్తూన్నా వినియోగదారులు ప్రజలు పట్టించుకున్న పాపాన పోలేదు.దాదాపు ప్రతి చోట ప్లాస్టిక్ వల్ల వాడకం ఎక్కువగా కనిపిస్తుంది ఏ చిన్న వస్తువు కొన్న కబుర్లు పెట్టివ్వండి మాటలే వీటికి నిదర్శనం.ఒట్టి చేతులతో వచ్చి రంగురంగుల కవర్లతో కూరగాయలు ఇతరులతో తినే పదార్థాలు తీసుకెళ్తున్నారు.ప్లాస్టిక్ ఉత్పత్తులు ఎక్కువగా వాడితే అనారోగ్యాలతో పాటు వ్యాధులు వచ్చి ప్రమాదం ఉందని తరచూ వైద్యులు హెచ్చరిస్తున్న ప్రజలలో ఎలాంటి మార్పు రావడం లేదు. టి, ఆహార పదార్థాలు, ప్లేట్లు, గ్లాసులలో పదార్థాలు తీసుకుంటే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వైద్యులు సైతం హెచ్చరిస్తున్నారు.పశువులు జీర్ణకోశ వ్యాధుల భారిన పడి మరణించిన సంఘటనలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మానవ జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైంది. **-విపరీతంగా ప్లాస్టిక్ కవర్లు వినియోగం..** జమ్మికుంట పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతుంది. ఈ క్రమంలో వ్యాపార సముదాయాలు



విపరీతంగా పెరిగిపోయాయి.దీనితో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైంది. కిరాణా దుకాణాలు,హొటళ్ళు, టిఫిన్ సెంటర్లు, సూపర్ మార్కెట్లు , పండ్ల దుకాణాలు,కూరగాయల, చికెన్, మటన్ చేపల దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు విరివిగా ఉపయోగిస్తున్నారు.ప్లాస్టిక్ విక్రయదారులు దర్జాగా వీటిని విక్రయిస్తున్నారు. రిటైల్ వ్యాపారాలు సైతం చేసేదేం లేక వాటిని వినియోగిస్తున్నారు. ప్రజల బాధ్యత రాహిత్యం అధికారుల నిర్లక్ష్యం తో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ సాధ్యపడటం లేదు. అధికారులు ప్లాస్టిక్ నిషేధం పై నామ మాత్రం గానే డ్రైవ్ లు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. **- నిబంధనలకు తూట్లు..** మానవళితోపాటు పర్యావరణానికి కీడు చేస్తూన్న ప్లాస్టిక్ (సింగిల్ యూస్) బ్యాన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాటి వాడకాన్ని నిషేధించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే 75 మైక్రాన్లలోపు




ప్లాస్టిక్ వినియోగించకూడదనే నిబంధనలు ఉన్నా ప్రజలు,వ్యాపారులు పాటించడం లేదు .ప్రస్తుతం 120 మైక్రాన్ల మందం ఉన్న ప్లాస్టిక్ ను ఉ పయోగించకూడదని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలు సైతం లెక్కచేయడం లేదు. **- మృత్యువాత పడుతున్న మూగజీవాలు..** ప్రజలు పండ్లు ,కూరగాయలు,ఇతర తినుబండారాలకు వినియోగించిన కవర్లు రోడ్ల పై పడవేయడంతో అవి తిన్న మూగజీవులు మృత్యువాత పడుతున్నాయి.పట్టణాలలో పశువులకు తిండి సరిగా తారకకపోవడంతో ప్రజలు పడేసి కవర్లలోని పండ్లను తినుబండాలని తినేందుకు వచ్చి పండ్లతో పాటు కవర్లను తింటున్నాయి. పశువుల కడుపులోకి వెళ్ళిన ప్లాస్టిక్ విషయంగా వారి శ్వాసకోశ వ్యాధులకు గురై మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణంతో పాటు మనుషులకు మూగజీవాలకు తీవ్ర ముప్పు పార్టీలతో నిషేధించిన ప్లాస్టిక్ కఠినమైన చర్యలు చేపట్టి, ప్లాస్టిక్ విక్రయదారులపై ముమ్మరంగా దాడులు నిర్వహించాలని,వినియోగదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. **- హెచ్చరికలు,నామమాత్రపు డ్రైవ్ లు..** పట్టణం,గ్రామాలలో సైతం దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ఏదో కాలంలో చూసిన ప్లాస్టిక్ బ్యాగులు కవర్లు దర్శనమిస్తున్నాయి. ప్రజలు సైతం బజారు కు వెళ్ళేటప్పుడు బట్ట సంచులను తీసుకెళ్లడం మరచిపోతున్నారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించరాదని, విక్రయించిన వినియోగించిన జరిమానాలు తప్పవని అధికారులు హెచ్చరికలతో సరిపెడుతూ నామమాత్రపు డ్రైవ్ లు నిర్వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు ప్రత్యేక బృందావనం ఏర్పాటుచేసి అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం ఆడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న ప్లాస్టిక్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, జూన్ 07 (మన వార్త ప్రతినిధి):**
చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శుక్రవారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతంపలికారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.

## మల్కాజ్గిరి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ను కలిసిన

# బిజెపి నాయకులు..




**-మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాల సంఖ్య పెంచాలని కోరారు...**
**-వరద నీరు ,మురికి నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని...**

**మల్కాజ్గిరి జిల్లా మే 7 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా మల్కాజ్గిరి సర్కిల్ లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ని కలిసి వర్షాకాలంలో వరద నీరు మురికి నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని. మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాల సంఖ్య పెంచాలని వాటర్ వర్కర్స్ శానిటైజేషన్ తదితర డిపార్ట్మెంట్స్ తో సమన్వాయము చేసుకోవాలని కోరడం జరిగింది. వెంటనే ఎస్ ఈ అనిల్ రాజ్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు.

# నేడు జగ్గయ్యపల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభం..



**– జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బంక్ ప్రారంభం.**

**–అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ప్యాక్స్ చైర్మెన్ పొనగంటి సంపత్.**

జమ్మికుంట, జూన్ 07( మన వార్త ప్రతినిధి): జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లిలో గల డీజిల్ బంక్ పెట్రోల్ బంక్ గా అప్డేట్ అయ్యి పనులన్నీ పూర్తి చేసుకొని నేడు ప్రారంభం అవుతుందనీ జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. చుట్టూవక్కల రైతులు,ప్రజలు,సొసైటీ సభ్యుల సహకారంతో ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జమ్మికుంట–వీణవంక ప్రధాన రహదారిలో గల ఈ బంక్ డీజల్ బంక్ గా ప్రారంభం అయి రైతులకు చాలా వరకు ఉపయోగపడింది.రైతులు నాట్లు వేసే సమయంలో అటు గా వెళ్లే వాహనదారులకు చాలా వరకు ఈ బంక్ ఉపయోగపడింది.జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఈ బంక్ చుట్టు ప్రక్కన గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడింది.ఇప్పుడు పెట్రోల్ అందుబాటులోకి రావడం వలన ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు..రాబోయే రోజుల్లో జమ్మికుంట సోసైటీ మరింతగా అభివృద్ధి చెంది రైతులకు మరింత సేవ చేయాలని రైతులు కోరుతున్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాల నాగంపేటలో బడిబాట కార్యక్రమం...



గంభీరావుపేట్, జూన్0 7, (మన వార్త ప్రతినిధి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగం పేటలో శుక్రవారం రోజున బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆరో తరగతి పిల్లలకు పాఠశాలల్లో చదువుతే వచ్చి లాభాలను ప్రభుత్వం సౌకర్యాలు ను గురించి వివరంగా తల్లిదండ్రులకు తెలియజేశారు మన ఊరి బడి నీ మనమే కాపాడుకోవాలి అది మన బాధ్యత గ్రామస్తులకు అవగాహన కన్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదో నో ఉపాధ్యాయులు బాల ఎల్లయ్య ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు అంగూరి ఎల్లవ ఉపాధ్యాయులు భాస్కరాచారి శ్రీహరి నారాయణ లక్ష్మి మరియు సి ఆర్ పి మేడం పద్మ పాల్గొన్నారు

# భార్గవి సొల్యూషన్స్ మీసేవ పై తగ్గిన చర్యలు తీసుకోవాలి..




**–భార్గవి సొల్యూషన్స్ నిర్లక్ష్యం వల్లే నేను గ్రూప్ వన్ ఎగ్జామ్ రాయలేకపోతున్నా జర్నలిస్ట్ సుంకర్ల స్వర్ణలత...**

మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ (మన వార్త ప్రతినిధి: అంతోని) మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ లోని సుంకర్ల స్వర్ణ లత వయసు 37 సంవత్సరాలు వృత్తిరీత్యా జర్నలిస్ట్ భర్త వేణుగోపాల్ సూర్య నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గ్రూప్ వన్ ఎగ్జామ్ కొరకు శ్రీ బేకరీ దగ్గర్లో ఉన్న భార్గవి సొల్యూషన్స్ ఈ సేవ సెంటర్లో తేదీ 13 మార్చ్ 2024లో అదే రోజు సాయంత్రం ఏడు గంటల 15 నిమిషాలు కు గ్రూప్ వన్ ఎగ్జామ్ కోసం స్వర్ణ లత తన భర్తతో ఈ సేవ సెంటర్ కు వచ్చింది. గ్రూప్ వన్ ఎగ్జామ్ అప్లై చేయడం జరిగింది. మీసేవ సెంటర్లో అప్లై చేసేటప్పుడు ఓటిపిలు వచ్చాయి. కానీ అప్లై చేసినట్టు ఎలాంటి నా మొబైల్ కి మెసేజ్లు రాలేదు అని చెప్పారు.అలాగే గ్రూప్ వన్ ఎగ్జామ్ మరో పేపర్ ఇవ్వనందున. మళ్లీ తన భర్తను మీ సేవ సెంటర్ పంపించాను అని అన్నారు. తన భర్తని మళ్లీ మీ సేవకు పంపించి మీసేవ వారికి తన భర్త ఫోన్ తో స్వర్ణలత మీసేవ వాళ్లతో మాట్లాడడం జరిగింది. నాకు మెసేజ్లు రాలేదని మరొక పేపర్ మిస్ అయిందని. మీసేవ వాళ్లు మీకు ఇచ్చిన పేపర్ తీసుకొని వస్తే మీకు హాల్ టికెట్ ఇస్తాము. మా దగ్గర గ్రూప్ వన్ కి అప్లై చేసి సమయం అయిపోయింది అని చెప్పారు. ఇప్పుడు గ్రూప్ వన్ ఎగ్జామ్ ఈ నెల 9వ తేదీన ఉన్నందున హాల్ టికెట్ కోసం వెళ్తే. సర్వర్ పని చేయడం లేదు అని..అప్లికేషన్ కనిపించడం లేదని చెప్పారు. మళ్లీ వేరే మీసేవ దగ్గర చెక్ చేస్తే భార్గవి సొల్యూషన్ వాళ్లు గ్రూప్ వన్ ఎగ్జామ్ కి వాళ్లు అప్లై చేయలేదని తేలింది. ఇలా ఎందుకు అప్లై చేయలేదు అని అడిగితే భార్గవి సొల్యూషన్ లో మీ సేవ సెంటర్లో గతంలో ఒక అమ్మాయి పని చేసింది అని చెప్పారు. ఇప్పుడు ఆమె ఇక్కడ పని మానేసింది అని భార్గవి సొల్యూషన్స్ చెప్పారు. గత నాలుగు సంవత్సరాల నుండి సంవత్సరానికి రెండు లక్షల చొప్పున ఖర్చుపెట్టి ప్రెషర్ అవుతుంటే. భార్గవి సొల్యూషన్ ఈ సేవా సెంటర్ వాళ్ళ నిర్లక్ష్యం నేను ఈ ఎగ్జామ్ రాయలేకపోతున్నానని కంటతడి పెట్టుకున్నారు. నన్ను మోసం చేసిన భార్గవి సొల్యూషన్ వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నాకు న్యాయం జరగాలని సుంకర్ల స్వర్ణలత మీడియా ముందు అన్నారు.

# పూల బొకేలు వద్దు.. పుస్తకాలు ఇవ్వండి



**–ఎమ్మెల్యే: కవ్వంపల్లి సత్యనారాయణ**

శంకరపట్నం,జూన్07(మన వార్త ప్రతినిధి సంతోష్) తన జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు తనకు శుభాకాంక్షలు తెలపడానికి వస్తూ పూల బోకెలు శాలువాలు తీసుకొస్తున్నారని, ఒక రోజులో వాడిపోయే పూలు దేనికి ఉపయోగపడవని, జారిపోయే శాలువాలు అవసరం లేదని, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తేల్చి చెప్పారు.అవి మీ ఆత్మీయ స్పర్శకు ఆనవాళ్లుగా ఉంటాయని రేపటి తరానికి వెలుగులను పంచే జ్ఞాన జ్యోతులైన విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులను, పుస్తకాలను,పెన్నులను తీసుకొని వస్తే సంతోషిస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల వారి పిల్లలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

# సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ...




**– ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ రాముల కుమార్ వెల్లడి.**

జమ్మికుంట, జూన్ 07( మన వార్త ప్రతినిధి): జమ్మికుంట పరిసర ప్రాంత విద్యార్థులకు గొప్ప శుభవార్త అని సాహితీ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గార్డియన్ పాఠశాల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాముల కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కొనసాగిన గార్డియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరోనా కాలంలో ఆగిపోవడం వలన సమాజంలో సేవ దృక్పథంతో ఆలోచన చేసి గార్డియన్ పాఠశాలను దత్తత తీసుకొన్నామని నర్సరీ నుండి 5వ తరగతి వరకు ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామని తెలియజేశారు. జమ్మికుంట పరిసర ప్రాంత తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశంను వినియోగించుకొని మీ పిల్లలను చేర్పించే భాధ్యత మీది, వారి భవిష్యత్తు ను తీర్చిధిద్దే భాధ్యత మాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# గ్రామానికి బాడీ ఫ్రీజర్, సైన్ బోర్డ్స్ అందజేత



చందుర్తి మండల్, జూన్ 06 (మన వార్త ప్రతినిధి ముఖేష్): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శుక్రవారం రోజున దుబాయిలో ఉన్న మల్యాల గ్రామ ఎన్నారై మిత్రులు బాడీ ఫ్రీజర్, అందజేయుటకు ముఖ్యఅతిథిగా చందుర్తి మండలం జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్. మరియు ఎస్ఐ శ్రీకాంత్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ప్రధాన రహదారి వెంబడి సైన్ బోర్డులు పెట్టడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. బాడీ ఫ్రీజర్ అందజేయుటకు సహకరించిన దుబాయ్ వారి కుటుంబీకులను గ్రామ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన ఎల్ల రమేష్ , ఈదురు గాలులతో ఇంటిపై రేకులు కొట్టుకుపోయిన కీర్తి సంధ్య– వెంకటేష్ లకు మరియు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన బంటు ఆనందం కుటుంబాలకు గ్రామాభివృద్ధి –దుబాయ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు పెట్టి కార్యక్రమంలో స్థానికులు, గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య




శంకరపట్నం,జూన్07(మన వార్త ప్రతినిధి) ఎరడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమ్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని ఉపాధి హామీ పనుల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే భూమ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని ఈ కమిటీల ద్వారా పాఠశాలకు అవసరమయ్యే మౌలిక వసతులను ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 20 నుండి 30 సంవత్సరముల సుదీర్ఘ అనుభవము కలిగిన ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించినట్లయితే మీకు ఆర్థిక భారం తప్పుతుందని అలాగే పాఠశాలలో మెరుగైన విద్యను అందించడంతోపాటు ఏకరూప దుస్తులు,మధ్యాహ్న భోజనం, పుస్తకాలు,నోట్ బుక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్ తో పాటు సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఉపాధి హామీ పనులలో ఉన్న తల్లిదండ్రులకు తెలియజేశారు. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై మేము ఎల్లవేళలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వప్న,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుశ్రీ వెంకటరామిరెడ్డి, లక్ష్మీ, స్వరూప,మరియు చైర్మన్ జ్యోతి తో పాటు గ్రామ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాలకు కొరత లేదు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



వేములవాడ, జూన్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు): వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ సాగుపై జిల్లాలోని ఏఓలు, ఏఈఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ఏఓలు, ఏఈఓలు తమ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండా లని, సాగులో మెలకువలు అందించాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన తరువాత కచ్చితంగా రసీదు తీసుకోవాలని పేర్కొన్నారు. లూజ్ విత్తనాలు, ఎలాంటి గుర్తింపు లేని వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ, వ్యవ సాయ శాఖ గుర్తింపు ఉన్న పత్తి విత్తనాలు సాగు చేయాలని సూచించారు. దీనితో ఎలాంటి ఇబ్బంది ఉండదని వివరించారు. వ్యవసాయశాఖ అధికారులు తమ పరిధిలోని దుకాణాల్లో నిత్యం తనిఖీ చేయాలని, స్టాక్ రిజిస్టర్, నిలువలు సరి చూసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామహెచ్చరించారు. జిల్లాలోని రైతులు విత్తనాలు, ఎరువుల విషయంలో ఆందోళన పడవద్దని, వ్యవసాయశాఖ అధికారుల సూచన మేరకు విత్తనాలు, ఎరువులు వాడాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బాలిక పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్దతో బడి బాట నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి..**




వేములవాడ, జూన్ 07 (మన వార్త ప్రతినిధి నందు రావు): జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా శారీరక లోపంతో ఉన్న చిన్నారుల వివరాలు సేకరించాలని, వారికి సైతం విద్యా అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగుల చిన్నారుల జాబితాను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హెూటల్స్, ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జూన్ 15న బాలికల విద్యా ప్రాముఖ్యతను వివరించాలని జూన్ 18న ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పి ప్యానల్ ద్వారా డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు ప్రారంభించాలని, విద్యార్థులచే మొక్కలు నాటించాలని, జూన్ 19న క్రీడ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జెడ్పీ సీఈవో ఉమరాణి, జిల్లా వైద్య అధికారి సుమన్ మోహన్ రావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుడు తాత వెనుకబడుతున్నాడు




వచ్చే నెల విడుదల కాబోతున్న భారతీయుడు 2కి ఆశించిన స్థాయిలో బజ్ రావడం లేదని కమల్ హాసన్ అభిమానులు టెన్షన్ పడుతున్నారు. ఇటీవలే జూన్ ఒకటైన చెన్నైలో గ్రాండ్ గా ఆడియో లాంచ్ చేశాక ఒక్కసారిగా జనాల దృష్టి దీని మీద పడుతుందని లైకా టీమ్ భావించింది.మొదటి రోజు అనిరుద్ రవిచందర్ సంగీతం గురించి సోషల్ మీడియాలో హంగామా నడిచింది కానీ ఆ తర్వాత చప్పున చల్లారిపోయింది. ఇండియన్ మొదటి భాగానికి ప్రాణంగా నిలిచిన ఏఆర్ రెహమాన్ స్థాయిలో కుర్రాడు పాటలు ఇవ్వలేదనే కామెంట్లు, పోలికలు పుష్కలంగా వచ్చాయి. ఈ అంశమే ఖంగారు కలిగిస్తోంది. విక్రమ్ ఎంత పెద్ద బ్లాక్ బస్టరైనా దాని ప్రభావం భారతీయుడు 2 మీద అంతగా లేదన్నది ట్రేడ్ వర్గాల టాక్. ఈ కారణంగానే బిజినెస్ వ్యవహారాలు నెమ్మదిగా జరుగుతున్నట్టు తెలిసింది. డబ్బింగ్ రైట్స్ ఎగబడి కొనేందుకు రావడమో, లేదా హక్కులు మాకిమ్మంటూ నిర్మాత మీద ఒత్తిడి తేవడమో ఇలాంటివేవీ కనిపించడం లేదని చెన్నై టాక్. లైకాకున్న నెట్ వర్క్ దృష్ట్యా తెలుగులో ఎలాంటి ఇబ్బంది లేదు కానీ ముందైతే జనాల్లో దీని పట్ల విపరీతమైన ఎగ్జైట్ మెంట్ కలిగేలా ఏదైనా చేయాలి. కమల్ క్యామియో చేసిన కల్కి 2898 ఏడి విడుదల వరకు ఈ పరిస్థితిలో మార్పు రాకపోవచ్చు. భారతీయుడు 3 ఉండటం, రెండో భాగంలో అసలు కాజల్ అగర్వాల్ లేదని శంకర్ ముందే చెప్పేయడం, కథ మొత్తం సిద్దార్థ్ చుట్టే తిరుగుతుందనే లీక్ రావడం వగైరా అంశాలు అంచనాల మీద ప్రభావం చూపిస్తున్నాయి. ఎప్పుడో 1996లో వచ్చిన బ్లాక్ బస్టర్ కి కొనసాగింపు కావడం వల్ల ఇప్పటి తరం దీని మీద విపరీతమైన ఉత్సుకతలో లేరు.

# మహేష్ టైటిల్ ఉప్పెన విలన్ వాడుకుంటే




ఇంకా అనౌన్స్ మెంట్ కూడా రాని మహేష్ బాబు దర్శకుడు రాజమౌళిల ప్యాన్ వరల్డ్ మూవీ షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందాని అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.మే 31 కృష్ణగారి పుట్టినరోజు సందర్భంగా ప్రకటిస్తారని ఎదురు చూశారు కానీ రాజకీయ వాతావరణంతో పాటు వర్క్ షాప్, క్యాస్టింగ్ కు సంబంధించిన పనులు ఇంకా పెండింగ్ ఉండటంతో అదేమీ జరగలేదు. ఎప్పుడనేది ఇంకా ఖరారు కాలేదు. దుర్గా ఆర్ట్స్ ప్రధాన నిర్మాణ సంస్థ అయినప్పటికీ ఇతర భాగస్వాములకు సంబంధించిన నిర్ణయాలు ఇంకా తీసుకోవాల్సి ఉంది. దీనికి టైం పట్టేలా ఉంది. ఇదంతా పక్కనపెడితే ఈ సినిమాకు సంబంధించి కొన్ని టైటిల్స్ ఆ మధ్య గట్టిగానే ప్రచారంలోకి వచ్చాయి. వాటిలో ప్రధానమైంది మహారాజా. అభిమానులకు కూడా కనెక్ట్ అయిపోయింది. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో కౌ బాయ్ తరహాలో మహేష్ పోషించే పాత్రకు ఇది నప్పుతుందా అనే అనుమానాలు జనంలో లేకపోలేదు. కానీ జక్కన్న టీమ్ నుంచి దీన్ని ఖండిస్తూ లేదా సమర్థిస్తూ ఎలాంటి ప్రకటన రాలేదు. ఇదెలా ఉన్నా ఇదే పేరుతో విజయ్ సేతుపతి జూన్ 14న వచ్చేస్తున్నాడు. తమిళంతో పాటు తెలుగులోనూ మహారాజా ఒకేసారి విడుదలకు రంగం సిద్ధం చేసుకుంటోంది. ఉప్పెన విలన్ గా ఇక్కడ గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి సినిమాలు తర్వాత చాలానే డబ్బింగ్ అయ్యాయి కానీ ఏ ఒక్కటి కనీస స్థాయిలో ఆడలేదు. కోలీవుడ్ లో కరుడు గట్టిన విమర్శకులతో చప్పట్లు కొట్టించుకున్న సూపర్ డీలక్స్ మన దగ్గర అడిగిన పాపాన పోలేదు.

# కెప్టెన్‌గా రోహిత్ అరుదైన రికార్డ్..



ప్రస్తుతం టీమిండియా కెప్టెన్ గా కొన సాగుతున్న రోహిత్ శర్మ.. తన సారథ్యంతో ఎంతలా ఆకట్టుకుంటున్నాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే టీమిండియా కెప్టెన్సీ చేపట్టక ముందే తనలో ఉన్న కెప్టెన్సీ సామర్థ్యం ఏంటి అన్న విషయాన్ని నిరూపించుకున్నాడు. ఏకంగా ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ జట్టుకు సారథిగా వ్యవహరించిన రోహిత్ శర్మ.. ఆ జట్టుకు ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్ అందించాడు అన్న విషయం తెలిసిందే. దీంతో మోస్ట్ సక్సెస్ఫుల్ కెప్టెన్గా ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇలా రోహిత్ శర్మ ఐపీఎల్లో సూపర్ సక్సెస్ అయ్యాడు కాబట్టే అతనికి టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు కూడా వచ్చాయి అని చెప్పాలి ఇలా కోహ్లీ నుంచి కెప్టెన్సీ బాధ్యతలను అందుకున్న రోహిత్ శర్మ.. తన సారథ్యంతో అదరగొట్టేసాడు. టీమిండియాని మూడు ఫార్మాట్లలో కూడా విజయపతంలో ముందుకు నడిపించడంలో సక్సెస్ అయ్యాడు. ఈ క్రమంలోనే కెప్టెన్గా అతని విన్నింగ్ పర్సంటేజ్ కూడా అద్భుతంగా ఉంది అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు రోహిత్ శర్మ సారధ్యంలోనే టీమ్ ఇండియా టి20 వరల్డ్ కప్ లో బరిలోకి దిగింది. ఇటీవల ఐర్లాండ్ తో జరిగిన మొదటి మ్యాచ్ లో ఘన విజయాన్ని అందుకుంది అని చెప్పాలి. అయితే ఈ మ్యాచ్ లో విజయం ద్వారా అటు రోహిత్ శర్మ కెప్టెన్ గా ఒక అరుదైన రికార్డు సృష్టించాడు. టి20 ఫార్మాట్లో భారత జట్టుకు అత్యధిక విజయాలు అందించిన కెప్టెన్గా నిలిచాడు. సారథిగా వ్యవహరించిన 55 మ్యాచ్ లలో రోహిత్ శర్మ 42 విజయాలను అందుకున్నారు. ఆ తర్వాత స్థానంలో మహేంద్రసింగ్ ధోని 72 మ్యాచ్లలో 41 విజయాలు అందించి రెండవ ప్లేస్ లో ఉన్నాడు.

# హృదయాలను తాకుతున్న మెగా సంబరం



కొన్నిసార్లు సినిమాలను మించిన భావోద్వేగాలను తారలకు సంబంధించిన నిజ జీవితం వీడియోలు ఇస్తాయి. అలాంటిదే ఇవాళ మెగా ఫ్యాన్స్ ఆస్వాదిస్తున్నారు. జనసేన పార్టీని రికార్డు స్థాయిలో వంద శాతం స్ట్రైక్ రేట్ తో గెలిపించుకోవడమే కాక తాను కూడా పిఠాపురం ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టే ఘనతను అందుకున్న పవన్ కళ్యాణ్ ఫలితాలు వచ్చిన మూడో రోజునే అన్నయ్య చిరంజీవి ఆశీర్వాదం కోసం భార్య అన్నా, కొడుకు అకీరాతో కలిసి విచ్చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా మొత్తం తిరగేస్తోంది. పవన్ కారు దిగగానే రామ్ చరణ్, వరుణ్ తేజ్ తదితర మెగా యూత్ హీరోలు స్వాగతం చెప్పడం, తల్లి అంజనా దేవి, వదిన సురేఖ హారతులు ఇచ్చి లోపలి తీసుకెళ్లగా ఎదురు చూస్తున్న చిరంజీవి కాళ్లకు పవన్ వెంటనే పాద నమస్కారం చేయడం చూడ ముచ్చటగా ఉంది. తల్లిలా భావించే సురేఖని దగ్గరగా తీసుకుని ఆప్యాయంగా పవన్ చూపించిన అభిమానం ఆవిడ మీద గౌరవం ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేసింది. తర్వాత కేకు కట్ చేసి, కేకలు ఈలలతో ఇల్లంతా సందడిగా మారిపోయింది. ఇప్పుడు అరవండి అంటూ చిరంజీవి స్వయానా ఒక అభిమానిలా పిలుపు ఇవ్వడం నెక్స్ట్ లెవెల్. అసలే రెండు రోజుల నుంచి ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతున్న మెగా ఫాన్స్ కి ఈ వీడియో నెక్స్ట్ లెవెల్ కానుకని చెప్పాలి. చిరు, పవన్ లు కలుసుకుంటారని ముందే ఊహించినా అదేదో మాములుగా విశ్వంభర సెట్ లా చిన్నగా ఉంటుందనుకుంటే ఏకంగా కుటుంబం మొత్తం దాన్నో సంబరంలా జరుపుకోవడం చిన్నవిషయం కాదు.

# విజయ్ దేవరకొండ జోడిగా సాయిపల్లవి ?




కథ నచ్చి పెర్ఫార్మన్స్ కి విపరీతమైన స్కోప్ ఉంటే తప్ప ఎంత పారితోషికం ఇచ్చినా ఒప్పుకోని సాయిపల్లవి ప్రస్తుతం తెలుగులో తండేల్ చేస్తోంది. లవ్ స్టోరీ తర్వాత నాగచైతన్యతో మళ్ళీ జట్టు కడుతోంది. సముద్రపు బ్యాక్ డ్రాప్ లో చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ డ్రామాను గీతా ఆర్ట్స్ 2 భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇది కాకుండా రన్బీర్ కపూర్ తో రామాయణంలో బిజీ కావడంతో ఫిదా భాగమతి డేట్లు దొరకడం మహా కష్టంగా ఉంది. అయినా సరే విజయ్ దేవరకొండతో కాంబో చేసేందుకు నిర్మాత దిల్ రాజు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు ఫిలిం నగర్ టాక్. రాజావారు రాణిగారు ఫేమ్ రవికిరణ్ కోలా డైరెక్షన్లో విజయ్ దేవరకొండ హీరోగా రూపొందబోయే పీరియాడిక్ డ్రామాలో హీరోయిన్ ఎంపిక ఇంకా జరగలేదు. నటనకు బాగా స్కోప్ ఉన్న పాత్ర కావడంతో ఎలాగైనా సాయిపల్లవిని ఒప్పించాలని దర్శకుడి ఆలోచనట. ఎస్విసి బ్యానర్ లో తను రెండు సినిమాలు చేసింది. ఫిదా బ్లాక్ బస్టర్ కాగా నాని ఎంసిఏ కమర్షియల్ గా మంచి విజయం నమోదు చేసింది. ఇప్పుడు హ్యాట్రిక్ చేయించాలనే ఉద్దేశంతో దిల్ రాజు కథను చెప్పించారట. విని ఆశ్చర్యపోయిన సాయిపల్లవి కాల్ షీట్లు చెక్ చేసుకుని తన అంగీకారాన్ని వీలైనంత త్వరగా చెబుతానని అందట. కాపీ రైట్స్ వివాదంలో ఉన్న రామాయణం షూటింగ్ కి తాత్కాలికంగా బ్రేక్ పడిందనే నేపథ్యంలో అది నిజమో కాదో మేకర్స్ నుంచి సరైన సమాచారం రావడం లేదు. ఒకవేళ వాస్తవమైతే మాత్రం రౌడీ బాయ్ సినిమాకు కాల్ షీట్లు ఇవ్వొచ్చు.

# మాస్ సినిమాల వైపు నాచురల్ స్టార్



ఇండస్ట్రీలో మాస్ మహారాజా అని రవితేజను అంటారు కదా..! ఇప్పుడు ఈ బిరుదు కోసం మరో హీరో కూడా పోటీ పడుతున్నారు. ఆయనెవరో కాదు.. పక్కింటి అబ్బాయిలా కనిపించే నాని.నమ్మడానికి కాస్త విచిత్రంగా ఉన్నా.. ఇదే జరుగుతుందిప్పుడు. క్లాస్‌కు కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చి.. ఫుల్ మాస్ బొమ్మ చూపించాలని ఫిక్సైపోయారు నాని. మరి దానికోసం ఆయనేం చేస్తున్నారో తెలుసా..?ఇండస్ట్రీలో మాస్ మహారాజా అని రవితేజను అంటారు కదా..! ఇప్పుడు ఈ బిరుదు కోసం మరో హీరో కూడా పోటీ పడుతున్నారు. ఆయనెవరో కాదు.. పక్కింటి అబ్బాయిలా కనిపించే నాని. నమ్మడానికి కాస్త విచిత్రంగా ఉన్నా.. ఇదే జరుగుతుందిప్పుడు. క్లాస్‌కు కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చి.. ఫుల్ మాస్ బొమ్మ చూపించాలని ఫిక్సైపోయారు నాని. మరి దానికోసం ఆయనేం చేస్తున్నారో తెలుసా..? నాని మంచి ఫామ్‌లో ఉన్నారిప్పుడు. 2017 తర్వాత నానికి 2023 బాగా కలిసొచ్చింది. మొదట్లో దసరా, చివర్లో హాయ్ నాన్నతో దాదాపు 170 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసారు ఈ హీరో. ఇదే దూకుడు 2024లోనూ కొనసాగించాలని చూస్తున్నారు. దీనికోసం క్లాస్ కంటే మాస్‌నే ఎక్కువగా నమ్ముకుంటున్నారు న్యాచురల్ స్టార్. నాని ప్రస్తుతం వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్న సరిపోదా శనివారం తో బిజీగా ఉన్నారు. ఈ చిత్ర షూటింగ్ జూన్‌లోపు పూర్తి కానుంది. ఆగస్ట్ 29న విడుదల కానుంది. అంటే సుందరానికి ఫ్లాపైనా వివేక్ ఆత్రేయపై నమ్మకంతో మరో ఛాన్స్ ఇచ్చారు నాని. సరిపోదా శనివారం పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తుంది. ఇందులో గ్యాంగ్ లీడర్ ఫేమ్ ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

# 43 ఏళ్ల బౌలర్ సంచలనం?



సాధారణంగా టి20 ఫార్మాట్లో బ్యాట్స్మెన్ లదే పై చేయి అని చెబుతూ ఉంటారు విశ్లేషకులు. ఎందుకంటే అతి తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయాలి అనే ఒత్తిడి బ్యాట్స్మెన్ లపై ఉంటుంది.కాబట్టి ఇక క్రీజు లోకి రావడం రావడమే సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోతూ ఉంటారు ఆటగాళ్లు. ఇలాంటి సమయంలో దంచి కొడదాం అనే ఆలోచనతో బ్యాట్ పట్టుకుని క్రీజ్ లోకి వచ్చిన బ్యాట్స్మెన్ లు ఇక అదే రీతిలో విధ్వంసం సృష్టిస్తూ ఉంటాడు. ఇలా బ్యాట్స్మెన్ ల దూకుడును ఆపడానికి బౌలర్లు శతవిధాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. అయితే ఎంతోమంది స్టార్ బౌలర్లకు సైతం ఇలా బ్యాట్స్మెన్లను కట్టడి చేయడం చాలా కష్టమని చెప్పాలి. అలాంటిది 43 ఏళ్ళ వయసులో ఉన్న బౌలర్ అంతర్జాతీయ క్రికెట్లో కొనసాగడమే చాలా గొప్ప. అలాంటి బౌలర్ అరుదైన రికార్డు సృష్టించి బ్యాట్స్మెన్ లని కట్టడి చేయడం అంటే అది అసాధ్యమని చెప్పాలి. కానీ ఇక్కడ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాడు ఒక బౌలర్. ఏకంగా 43 ఏళ్ల వయసులో కూడా అరుదైన గణాంకాలు నమోదు చేశాడు అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఆ బౌలర్ సాధించిన అరుదైన ఘనత గురించి ప్రస్తుతం అందరూ చర్చించుకుంటూ ఉన్నారు. ఇంతకీ ఆ బౌలర్ ఎవరో కాదు ఉగాండా బౌలర్ ఫ్రాంక్ అన్ సుబుగా. 43 ఏళ్ల ఈ బౌలర్ పుపువ్వా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో 4 ఓవర్లు బౌలింగ్ వేసి కేవలం నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చాడు. టి20 ఫార్మాట్లో.. బ్యాట్స్మెన్ల విధ్వంసం కొనసాగే పొట్టి క్రికెట్లో ఇలా నాలుగు ఓవర్లకి నాలుగు పరుగులు మాత్రమే ఇవ్వడం నిజంగా సంచలనమే అని చెప్పాలి. అయితే ఇలా నాలుగు పరుగులు మాత్రమే ఇవ్వడం కాదు రెండు వికెట్లు కూడా తీశాడు. ఇక అతను వేసిన నాలుగు ఓవర్లలో 20 డాట్ బాల్స్ కూడా ఉండడం విశేషం.